TG/TEL/25/A3731

# నిజం

దృష్టి తెలుగు న్యూస్

WANTED

రిపోర్టర్లు కావలెను

నిజం దృష్టి తెలుగు న్యూస్

దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-197 | పేజీలు:-4 | మంగళవారం 30-06-2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## ఖమేనీ అంత్యక్రియలకు మోదీ దూరం

భారత్ తరఫున వెళ్లేది వీరే..!

- జులై 4న ఖమేనీ అంత్యక్రియలు ప్రారంభం
- ఆ సమయంలో ఇండోనేషియా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా పర్యటనకు మోదీ
- ముందే ఖరారైన షెడ్యూల్ కారణంగా అంత్యక్రియలకు ప్రధాని దూరం
- భారత్ తరఫున బిహార్ గవర్నర్, విదేశాంగ శాఖ సహాయ మంత్రి
- జులై 9న ఖమేనీ ఖననం



ఇరాన్ దివంగత మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకావడం లేదు. ఆయన స్థానంలో బీహార్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ సయ్యద్ అతా హస్నైన్, కేంద్ర విదేశాంగ శాఖ - మిగతా 2 లో

## అమెరికా దాచిన నిజం?.. ఇరాన్ దాడులతో భారీ నష్టం!

- అమెరికా స్థావరాలకు భారీ నష్టం జరిగిందన్న నివేదిక
- బహ్రెయిన్‌లోని నౌకాదళ స్థావరానికి తీవ్ర దెబ్బ
- సైనిక స్థావరాల మార్పుపై పెంటగాన్ ఆలోచన
- పునర్నిర్మాణానికే 400 మిలియన్ డాలర్ల అంచనా
- మొత్తం యుద్ధ వ్యయం 40 బిలియన్ డాలర్లకు చేరినట్లు అంచనా



ఇరాన్ క్షిపణి, డ్రోన్ దాడుల వల్ల పశ్చిమాసియాలో అమెరికా సైనిక స్థావరాలకు అధికారికంగా వెల్లడించిన దానికంటే చాలా ఎక్కువ నష్టం జరిగిందని ఓ నివేదిక వెల్లడించింది. దీంతో ఆ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాల భద్రత, - మిగతా 2 లో

## మూసీ ప్రాజెక్టులో ఎవరికీ అన్యాయం జరగదు



- మూసీ ప్రాజెక్టు భూసేకరణ, పునరావాసం అంశాలపై పొంగులేటి సమీక్ష
- ఇళ్లు కోల్పోయే వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని ఆదేశం
- భూములు కోల్పోయే రైతులకు పరిహారం, పునరావాసం కల్పిస్తామని వెల్లడి

మూసీ నది పునరుద్ధరణ ప్రాజెక్టులో ఎవరికీ అన్యాయం జరగనీయబోమని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. - మిగతా 2 లో

## కొడంగల్‌లో 33 వేల డూప్లికేట్ ఓట్లు ఉన్నాయి



వాటితోనే రేవంత్ గెలిచారా?: కవిత

- దేశ వ్యాప్తంగా ఎనిమిది సార్లు 'సర్' ప్రక్రియ జరిగిందన్న కవిత
- బోధన్ లో ఇప్పటి వరకు 7 వేల ఓట్లు తీసేశారని వెల్లడి
- హైదరాబాద్‌లో ఉండే చాలా మందికి ఏపీలో కూడా ఓట్లు ఉన్నాయన్న కవిత

తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)- మిగతా 2 లో

# భారీ వర్షాల ఎఫెక్ట్

# సీఎం రేవంత్ సభ రద్దు

- భారీ వర్షాల కారణంగా మధిర సభ రద్దు
- సీఎం రేవంత్ సభను హైదరాబాద్‌కు మార్చిన ప్రభుత్వం
- శిల్పకళా వేదికలో 'రైతు భరోసా పంపిణీ సదస్సు'
- మంగళవారం సాయంత్రం 4 గంటలకు కార్యక్రమం
- రైతు వేదికల నుంచి వర్చువల్‌గా రైతుల భాగస్వామ్యం




రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు ప్రభుత్వ కార్యక్రమాలపైనా ప్రభావం చూపుతున్నాయి. ఖమ్మం జిల్లా మధిరలో మంగళవారం జరగాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'రైతు ఆశీర్వాద సభ'ను చివరి నిమిషంలో రద్దు చేశారు.

## జాతీయ గ్రామీణాభివృద్ధి సదస్సులో పాల్గొన్న సీతక్క

- వీబీ జీ రామ్ జీ పథకంపై కేంద్రానికి అభ్యంతరాలను తెలియజేసిన సీతక్క
- కొత్త పథకం ప్రవేశపెడితే మొత్తం ఆర్థిక భారం రాష్ట్రంపైనే పడుతుందని వ్యాఖ్య
- పీఎం ఆవాస్ యోజన కింద తక్షణమే గృహాలను మంజూరు చేయాలని విన్నపం



వీబీ జీ రామ్ జీ పథకం 60:40 నిధుల విధానంపై తెలంగాణకు తీవ్ర అభ్యంతరాలు ఉన్నాయని మంత్రి సీతక్క కేంద్రానికి తెలియజేశారు. ఈరోజు ఢిల్లీలో జరిగిన జాతీయ గ్రామీణాభివృద్ధి సదస్సులో పాల్గొన్న ఆమె... తెలంగాణలో అమలు చేస్తున్న గ్రామీణాభివృద్ధి పథకాల వివరాలను కేంద్రానికి వివరించారు. జులై 2న వీబీ జీ రామ్ జీ పథకం కొనసాగించాలా? లేక కొత్త పథకం తీసుకురావాలా? అనే అంశంపై తెలంగాణ కేబినెట్ తుది నిర్ణయం తీసుకుంటుందని సీతక్క ప్రకటించారు. కొత్త పథకం ప్రవేశపెడితే 100 శాతం ఆర్థిక భారం రాష్ట్రంపైనే పడుతుందని, ఇది సమస్యాత్మకమని కేంద్రానికి తెలియజేశారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌లో - మిగతా 2 లో

## బంగారం కొనుగోళ్లు తగ్గించారు ప్రజలకు మోదీ ధన్యవాదాలు



- బంగారం కొనుగోళ్లు, ఇంధన వాడకం తగ్గించినందుకు ప్రజలకు మోదీ ధన్యవాదాలు
- పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో ప్రధాని చేసిన విజ్ఞప్తికి అద్భుత స్పందన
- సీషెల్స్ పర్యటన నుంచే 135వ మన్ కీ బాత్‌లో ప్రసంగించిన ప్రధాని
- ప్రజల ఐక్యత అంతర్జాతీయ వేదికపై దేశానికి బలమని వ్యాఖ్య

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం దృష్ట్యా తాను చేసిన విజ్ఞప్తికి స్పందించి, బంగారు - మిగతా 2 లో

## స్టాలిన్‌కు షాకిచ్చిన వైకో.. ఆయనకు ఝలక్ ఇచ్చిన సొంత పార్టీ నేతలు



- డీఎంకే కూటమి నుంచి వైదొలిగిన ఎండీఎంకే
- 24 గంటల్లోనే 150 మంది కీలక నేతలు డీఎంకేలో చేరిక
- వైకోకు గట్టి షాక్ ఇచ్చిన డీఎంకే అధినేత స్టాలిన్
- విజయ్ ప్రభుత్వానికి మద్దతిస్తామని వైకో ప్రకటన
- కీలక జిల్లాల్లో డీఎంకేకి పెరిగిన సంస్థాగత బలం

తమిళనాడు రాజకీయాల్లో పెను సంచలనం నమోదైంది. డీఎంకే కూటమి నుంచి - మిగతా 2 లో

## మూడు నెలల్లో ఎన్నికలు రావొచ్చు డీఎంకే శ్రేణులకు స్టాలిన్ పిలుపు

- తమిళనాడులో రాజకీయాలు వేగంగా మారుతున్నాయన్న డీఎంకే అధినేత
- ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపు
- టీవీకే మిత్రపక్షాల సపోర్ట్‌తో అధికారంలోకి వచ్చిందన్న స్టాలిన్
- అందుకే ప్రభుత్వం ఎప్పుడు కూలిపోతుందోనని అనుమానం
- టీవీకే హయాంలో అభివృద్ధి మందగించిందన్న మాజీ సీఎం




తమిళనాడులో రాజకీయ పరిణామాలు వేగంగా మారే అవకాశం ఉందని డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ అన్నారు. మరో ఐదేళ్లు ఎదురుచూడాల్సిన అవసరం లేదని, మూడు నెలలు లేదా ఆరు నెలల్లో ఎన్నికలు రావొచ్చని పార్టీ శ్రేణులను అప్రమత్తం చేశారు. ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. చెన్నైలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాజీ మంత్రి

## వైద్య పరీక్షల కోసం భార్యతో కలిసి ముంబై వెళ్లిన పవన్ కల్యాణ్

- రెండు భుజాలకు గాయాలతో బాధపడుతున్న పవన్
- కోకిలాబెన్ అంబానీ ఆసుపత్రిలో చేరనున్న డిప్యూటీ సీఎం
- ఆయన వెంట భార్య అన్నా కొణిదెల కూడా ముంబై పయనం



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సోమవారం ముంబైకి వెళ్లారు. కొంతకాలంగా ఆయనను ఇబ్బంది పెడుతున్న భుజం గాయానికి - మిగతా 2 లో

## ఏపీ డిజిటల్ భవిష్యత్తుపై చంద్రబాబు ఫోకస్

సునీల్ మిట్టల్‌తో కీలక భేటీ



- చంద్రబాబుతో భారతీ ఎంటర్‌ప్రైజెస్ చైర్మన్ సునీల్ మిట్టల్ భేటీ
- రాష్ట్రంలో డిజిటల్ మౌలిక సదుపాయాలపై కీలక చర్చలు
- డేటా సెంటర్లు, కనెక్టివిటీ, అండర్ సీ కేబుల్‌పై ప్రధానంగా దృష్టి
- చర్చలు ఫలప్రదంగా సాగాయన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్‌లో డిజిటల్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు - మిగతా 2 లో

## సీఎం చంద్రబాబు జిల్లాల బాట

## 5 రోజుల షెడ్యూల్ ఖరారు

- జులై 1 నుంచి 5వ తేదీ వరకు సీఎం చంద్రబాబు జిల్లాల పర్యటన
- శ్రీ సిటీలో హీరో మోటో కార్ప్ గ్లోబల్ పార్ట్స్ సెంటర్‌కు శంకుస్థాపన
- కడప జిల్లాలో రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనుల ప్రారంభోత్సవం
- కుప్పంలో మూడు రోజుల పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం
- నెల్లూరు జిల్లాలో పింఛన్ల పంపిణీతో పర్యటన ప్రారంభం





ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పరుగులు పెట్టించేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా జులై 1వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు నాలుగు జిల్లాల్లో సుడిగాలి పర్యటన చేపట్టనున్నారు. నెల్లూరు, తిరుపతి, కడప, చిత్తూరు జిల్లాలలో పలు కీలక

నిజం
దృష్టి తెలుగు న్యూస్
మంగళవారం 30-06-2026

### వైద్య పరీక్షల కోసం భార్యతో

## కలిసి ముంబై వెళ్లిన పవన్ కల్యాణ్





మొదటిపేజీ తరువాయి - సంబంధించిన వైద్య పరీక్షల నిమిత్తం ఆయన ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రికి వెళ్లనున్నారు. ఈ పర్యటనలో ఆయన వెంట భార్య అన్నా కొణిదెల కూడా ఉన్నారు. గత కొంతకాలంగా పవన్ కల్యాణ్ రెండు భుజాలకు సంబంధించి 'రొటేటర్ కఫ్' గాయంతో బాధపడుతున్నారు. ఈ గాయం కారణంగా ఆయన భుజాల కండరాలు చిట్లినట్లు సమాచారం. ఎన్నికల ప్రచార సమయంలోనూ ఈ నొప్పితో ఇబ్బంది పడినప్పటికీ, ఆయన తన పర్యటనలను కొనసాగించారు. ప్రస్తుతం ప్రభుత్వ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే ఆయన ముంబైలోని ప్రముఖ ఆసుపత్రికి వెళ్లినట్లు తెలుస్తోంది. తాను వరుసగా సినిమాలు చేసిన సమయంలో తగిలిన గాయాలు ఇప్పుడు బాధిస్తున్నాయని పవన్ పలు సందర్భాల్లో చెప్పారు. ఇటీవల ఆయనకు సైనస్ శస్త్రచికిత్స కూడా జరిగింది.

## ఏపీ డిజిటల్ భవిష్యత్తుపై చంద్రబాబు ఫోకస్

మొదటిపేజీ తరువాయి - నాయుడు కీలక సమావేశం నిర్వహించారు. ప్రముఖ టెలికాం దిగ్గజం భారతీ ఎంటర్‌ప్రైజెస్ వ్యవస్థాపక చైర్మన్ సునీల్ భారతీ మిట్టల్‌తో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన కనెక్టివిటీని అందించడం, డిజిటల్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ చర్చలు సాగాయి. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సునీల్ మిట్టల్‌తో జరిగిన చర్చలు అత్యంత ఫలప్రదంగా సాగాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామాజిక మాధ్యమం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడించారు. "ఆంధ్రప్రదేశ్ డిజిటల్ మౌలిక సదుపాయాల బలోపేతం, పౌరులకు మెరుగైన కనెక్టివిటీని అందించడంపై నిర్మాణాత్మక చర్చలు జరిగాయి" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. మరోవైపు, విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తున్న గూగుల్ ఏఐ డేటా సెంటర్ ప్రాజెక్టులో భారతీ ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన ఎయిర్‌టెల్ నెక్స్‌ట్రా ఇప్పటికే భాగస్వామిగా ఉంది. భారీ పెట్టుబడులతో, స్వచ్ఛ ఇంధనంతో నడిచేలా రూపొందిస్తున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించి 2026 ఏప్రిల్‌లో శంకుస్థాపన చేసేలా ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఈ ప్రాజెక్టును 2028 సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇదివరకే భాగస్వామ్య సంస్థలను కోరారు.

## మూసీ ప్రాజెక్టులో ఎవరికీ అన్యాయం జరగదు

మొదటిపేజీ తరువాయి - భూసేకరణ, పునరావాసం అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి... మానవీయ కోణాన్ని దృష్టిలో ఉంచుకుని భూసేకరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇళ్లు కోల్పోయే కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని సూచించారు. భూములు కోల్పోయే రైతులకు తగిన పరిహారం, పునరావాసం అందించాలని, ఈ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ నగరం మరింత అందంగా మారాలని, విస్తృతంగా అభివృద్ధి చెందాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రాజెక్టు వల్ల ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## కొడంగల్‌లో 33 వేల డూప్లికేట్ ఓట్లు ఉన్నాయి

మొదటిపేజీ తరువాయి - ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ హాట్ టాపిక్ గా మారింది. దీనిపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మీడియాతో మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా ఇప్పటివరకు ఎనిమిది సార్లు 'సర్' ప్రక్రియ జరిగిందని తెలిపారు. బోధన్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 7 వేల ఓట్లు తీసేశారని... దీనిపై ఎన్నికల సంఘం తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్‌లో కేవలం 800 ఓట్లను మాత్రమే తొలగించారని కవిత విమర్శించారు. కానీ తాము క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే.. అక్కడ ఏకంగా 33 వేల డూప్లికేట్ ఓట్లు ఉన్నట్లు తేలిందని అన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి 32 వేల మెజారిటీతోనే గెలిచారని.. ఈ డూప్లికేట్ ఓట్లతోనే ఆయన గెలిచారా? అనే అనుమానం తమకు ఉందన్నారు. సినీనటుడు ప్రకాశ్ రాజ్‌కు రెండు వేర్వేరు చోట్ల ఓట్లు ఉన్నాయని, వాటిని తొలగించడానికి ఏడేళ్ల సుదీర్ఘ సమయం పట్టిందని ఈసీని విమర్శించారు. హైదరాబాద్‌లో ఉండే చాలా మంది ఓటర్లకు అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఓట్లు ఉన్నాయని, ఈ డూప్లికేట్ ఓట్లను తొలగించడంలో అధికారులు ఫెయిల్ అయ్యారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా 'సర్' ప్రక్రియ జరుగుతున్నందున.. రాష్ట్రాల మధ్య ఉన్న ఓటర్ డేటాను లోతుగా పరిశీలన చేయాలని కవిత సూచించారు. ఒక పౌరుడికి దేశంలో ఎక్కడైనా ఒకే ఒక్క చోట మాత్రమే ఓటు ఉండేలా చూడాలని అన్నారు. డూప్లికేట్ ఓట్ల స్కామ్‌పై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## భారీ వర్షాల ఎఫెక్ట్.. సీఎం రేవంత్ సభ రద్దు

మొదటిపేజీ తరువాయి - వర్షాల కారణంగా సభను హైదరాబాద్‌కు మార్చుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మధిర నియోజకవర్గంలో మంగళవారం నిర్వహించాల్సిన రైతు ఆశీర్వాద సభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకావాల్సి ఉంది. అయితే రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సభను రద్దు చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. సభను హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిని 'రైతు భరోసా పంపిణీ సదస్సు'గా నిర్వహించనున్నారు. కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని మంత్రులు, ఉన్నతాధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు కార్యక్రమం ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులు ఇందులో పాల్గొనేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాల్లోని రైతు వేదికల ద్వారా డిజిటల్, వర్చువల్ విధానంలో సమావేశాన్ని ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పించనున్నారు.

## ఖమేనీ అంత్యక్రియలకు మోదీ దూరం



మొదటిపేజీ తరువాయి - సహాయ మంత్రి పవిత్ర మార్గెరిటా భారత ప్రతినిధులుగా పాల్గొననున్నారు. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ ఇటీవల ప్రధాని మోదీకి అధికారికంగా ఆహ్వానం పంపారు. అయితే ఆ సమయంలో ఇండోనేషియా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా పర్యటన ఇప్పటికే ఖరారు కావడంతో మోదీ హాజరు కాలేకపోతున్నారు. ఈ షెడ్యూల్ ముందుగానే ఖరారైందని అధికార వర్గాలు తెలిపాయి. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దాడిలో ఖమేనీ మరణించారు. తొలుత మార్చిలో అంత్యక్రియలు నిర్వహించాలని భావించారు. కానీ ప్రాంతీయ ఉద్రిక్తతల కారణంగా వాటిని వాయిదా వేశారు. ఇప్పుడు జులైలో పలువురు దేశాధినేతలు, ప్రతినిధుల సమక్షంలో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జులై 4న టెహ్రాన్‌లోని గ్రాండ్ మొసల్లా సముదాయంలో ఖమేనీ భౌతికకాయాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచనున్నారు. చివరి అంత్యక్రియలు జులై 9న ఖమేనీ స్వస్థలమైన మష్హద్‌లోని ఇమామ్ రెజా దర్గా వద్ద జరగనున్నాయి.

# సీఎం చంద్రబాబు జిల్లాల బాట.. 5 రోజుల షెడ్యూల్ ఖరారు

మొదటిపేజీ తరువాయి - ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టడంతో పాటు, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఆయా జిల్లాల్లోనే బస చేయనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

**పింఛన్ల పంపిణీతో మొదలు..**

జులై 1వ తేదీన తన పర్యటనను సంక్షేమ కార్యక్రమంతో ప్రారంభించనున్నారు. 'పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలంలో పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. అనంతరం అదే రోజు తిరుపతి జిల్లా శ్రీ సిటీకి చేరుకుంటారు. అక్కడ ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ హీరో మోటో కార్ప్ ఏర్పాటు చేయనున్న గ్లోబల్ పార్ట్స్ సెంటర్‌కు శంకుస్థాపన చేస్తారు. సుమారు రూ.750 కోట్ల పెట్టుబడితో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుండటం గమనార్హం. కార్యక్రమం అనంతరం సీఎం చంద్రబాబు తిరుపతిలోనే బస చేస్తారు.

**రాయలసీమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

జులై 2వ తేదీన తిరుపతి జిల్లా రైల్వే కోదూరులో "వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్" (ఎదీ + =ూవీ +) ను ప్రారంభిస్తారు. అదే రోజు సాయంత్రం తిరుపతిలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో జరిగే జీఎస్‌డీపీ కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్‌కు హాజరవుతారు. ఈ కీలక సమావేశంలో నీతి ఆయోగ్ సభ్యులతో పాటు ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యులు కూడా పాల్గొననున్నారు. రెండో రోజు రాత్రి కూడా సీఎం తిరుపతిలోనే బస చేస్తారు. పర్యటనలో అత్యంత కీలకమైన ఘట్టంగా జులై 3వ తేదీన కడప జిల్లా పర్యటన ఉండనుంది. రాయలసీమ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన స్టీల్ ప్లాంట్ పనులకు జమ్మలమడుగు నియోజకవర్గంలోని సున్నపురాళ్లపల్లెలో ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టనున్నారు. రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులను లాంఛనంగా ప్రారంభించి, ఈ ప్రాంత పారిశ్రామిక అభివృద్ధికి బాటలు వేయనున్నారు.

**సొంత నియోజకవర్గంలో మూడు రోజులు**

స్టీల్ ప్లాంట్ పనులను ప్రారంభించిన అనంతరం, చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పంకు బయలుదేరి వెళతారు. జులై 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు మూడు రోజుల పాటు కుప్పంలోనే ఉండి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. నియోజకవర్గ ప్రజలతో మమేకమై, స్థానిక సమస్యలను తెలుసుకుంటారు. మూడు రోజుల కుప్పం పర్యటన ముగించుకుని జులై 5వ తేదీన తిరిగి అమరావతికి చేరుకుంటారు. ఈ ఐదు రోజుల పర్యటన ద్వారా ఒకేసారి సంక్షేమం, పారిశ్రామిక అభివృద్ధి, నియోజకవర్గ సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది.

# అమెరికా దాచిన నిజం?.. ఇరాన్ దాడులతో భారీ నష్టం!

మొదటిపేజీ తరువాయి - భవిష్యత్తుపై పెంటగాన్ పునరాలోచిస్తున్నట్లు తెలుస్తోంది. 'వాల్ స్ట్రీట్ జర్నల్' కథనం ప్రకారం.. ఫిబ్రవరి చివరి నుంచి జూన్ మధ్య జరిగిన ఇరాన్ దాడుల్లో పశ్చిమాసియాలో కనీసం 20 అమెరికా సైనిక స్థావరాలు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా బహ్రెయిన్‌లో ఉన్న అమెరికా నౌకాదళ ప్రధాన స్థావరం 'నేవల్ సపోర్ట్ యాక్టివిటీ'కు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ దాడుల్లో కమాండ్ హెడ్‌క్వార్టర్స్‌తో పాటు డజనుకు పైగా భవనాలు, రెండు శాటిలైట్ కమ్యూనికేషన్ టెర్మినల్స్ దెబ్బతిన్నట్లు నివేదిక పేర్కొంది. దాడుల సమయంలో ఎక్కువ మంది సిబ్బందిని ముందుగానే తరలించినందున ప్రాణనష్టం జరగలేదని అమెరికా సైన్యం తెలిపింది. ఈ పరిణామాల నేపథ్యంలో బహ్రెయిన్‌లోని స్థావరాన్ని పునర్వ్యవస్థీకరించడం, కువైట్, సౌదీ అరేబియాల్లో ఉనికిని తగ్గించడం, ఇరాన్ క్షిపణుల పరిధికి దూరంగా కొన్ని సైనిక కార్యకలాపాలను పశ్చిమ ప్రాంతాలకు తరలించే అంశాలను పెంటగాన్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. అవసరమైతే భూగర్భ కమాండ్ కేంద్రాల ఏర్పాటుపైనా చర్చ జరుగుతున్నట్లు అధికారులు వెల్లడించారు. నష్టపోయిన భవనాల పునర్నిర్మాణానికే సుమారు 400 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.3,400 కోట్లు) ఖర్చవుతుందని అంచనా. అయితే శిథిలాల తొలగింపు, అదనపు భద్రతా ఏర్పాట్ల ఖర్చు ఇందులో లేదని పేర్కొంది. ఇదే సమయంలో 'సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్' అంచనా ప్రకారం ఈ యుద్ధం వల్ల మొత్తం వ్యయం సుమారు 40 బిలియన్ డాలర్లకు చేరగా, అందులో 2.2 నుంచి 5.1 బిలియన్ డాలర్ల వరకు అమెరికా సైనిక స్థావరాలకే నష్టం వాటిల్లినట్లు వెల్లడించింది.

# స్టాలిన్‌కు షాకిచ్చిన వైకో.. ఆయనకు ఝలక్ ఇచ్చిన సొంత పార్టీ నేతలు

మొదటిపేజీ తరువాయి - వైకో నేతృత్వంలోని ఎండీఎంకే తప్పుకున్న 24 గంటల వ్యవధిలోనే ఆ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. ఎండీఎంకేకు చెందిన 150 మందికి పైగా ముఖ్య నేతలు, జిల్లా కార్యదర్శులు, ఉన్నత స్థాయి కమిటీ సభ్యులు ఆదివారం డీఎంకే గూటికి చేరారు. చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయం 'అన్నా అరివాలయం'లో జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో డీఎంకే అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ సమక్షంలో వీరంతా పార్టీలో చేరారు. వీరిలో శివగంగైకి చెందిన పులవర్ ఎస్. సేవంతియప్పన్, తిరువళ్లూరుకు చెందిన టి.ఆర్.ఆర్.సెంగుట్టువన్, ప్రచార కార్యదర్శి తిరుపరంకుంద్రం అళగుసుందరం, విరుదునగర్‌కు చెందిన ఆర్.ఎం.ఎస్. శేఖర్ వంటి ఎండీఎంకే అగ్రనేతలు ఉన్నారు. వీరితో పాటు డాక్టర్ అంబేద్కర్ లా యూనివర్సిటీకి చెందిన 40 మంది విద్యార్థి నేతలు కూడా డీఎంకేలో చేరడం గమనార్హం. ఈ ఆకస్మిక వలసలతో శివగంగై, తిరువళ్లూరు, విరుదునగర్, తిరుపూర్ వంటి కీలక జిల్లాల్లో డీఎంకే తన సంస్థాగత బలాన్ని మరింత పెంచుకుంది. అంతకుముందు శనివారం జరిగిన జనరల్ కౌన్సిల్ సమావేశంలో.. డీఎంకేతో ఉన్న తొమ్మిదేళ్ల బంధాన్ని తెంచుకుంటున్నట్లు ఎండీఎంకే ప్రకటించింది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ప్రజాతీర్పుకు వ్యతిరేకంగా, అన్నాడీఎంకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు డీఎంకే తెరవెనుక రాజకీయ ఒప్పందాలు చేసుకుందని ఎండీఎంకే తీవ్ర ఆరోపణలు చేసింది. కూటమిలో తమకు తీవ్ర అవమానాలు జరిగాయని వైకో ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఒంటరిగానే నిర్ణయాలు తీసుకుంటామని, రాబోయే ఉప ఎన్నికల్లో ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వానికి మద్దతు ఇస్తామని ప్రకటించారు. అయితే ఎండీఎంకే చేసిన ఆరోపణలను డీఎంకే తీవ్రంగా ఖండించింది.

# బంగారం కొనుగోళ్లు తగ్గించారు.. ప్రజలకు మోదీ ధన్యవాదాలు

మొదటిపేజీ తరువాయి - కొనుగోళ్లు తగ్గించడంతో పాటు ఇంధనాన్ని పొదుపు చేసిన భారతీయులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ప్రసారమైన 135వ 'మన్ కీ బాత్' రేడియో కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అంతర్జాతీయ సంక్షోభ సమయంలో ప్రజలు కనబరిచిన ఈ సహకారం దేశ ఐక్యతకు, శక్తికి నిదర్శనమని కొనియాడారు. ప్రస్తుతం సీషెల్స్ పర్యటనలో ఉన్న ప్రధాని, అక్కడి నుండే ఈ కార్యక్రమం ద్వారా దేశప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. దేశ ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అనేక కుటుంబాలు నూతన బంగారు ఆభరణాల కొనుగోళ్లకు దూరంగా ఉండి, వివాహ వేడుకలకు పాత బంగారాన్నే పునర్వినియోగించడం అభినందనీయమన్నారు. అలాగే, అనేకమంది తమ విదేశీ పర్యటనలను వాయిదా వేసుకోవడం, కార్‌పూలింగ్ పాటించడం మరియు మెట్రో వంటి ప్రజా రవాణా వ్యవస్థలను ఆశ్రయించడం ద్వారా ఇంధనాన్ని ఆదా చేశారని ప్రశంసించారు. ఈ సామూహిక కృషి అంతర్జాతీయ వేదికపై భారతదేశ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా జూన్ మాసంలో రక్షణ రంగంలో దేశం సాధించిన విజయాలను ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. అహ్మదాబాద్‌లో నిర్వహించిన వరల్డ్ యోగా ఆసనా ఛాంపియన్‌షిప్‌లో భారత క్రీడాకారులు కనబరిచిన అద్భుత ప్రతిభను ఆయన అభినందించారు. ఈ పోటీలలో భారత్ 102 స్వర్ణాలతో పాటు మొత్తం 114 పతకాలు సాధించి అగ్రస్థానాన్ని కైవసం చేసుకుందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ద్వీప దేశాల అభివృద్ధికి భారత్ అందిస్తున్న తోడ్పాటుకు గుర్తింపుగా, సీషెల్స్‌లో ప్రధాని 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్' పురస్కారాన్ని అందుకున్న విషయం తెలిసిందే.

## జాతీయ గ్రామీణాభివృద్ధి సదస్సులో పాల్గొన్న సీతక్క



మొదటిపేజీ తరువాయి - 100 శాతం వేతనాల విధానం కొనసాగించాలని, మెటీరియల్ కాంపోనెంట్‌కు 75 శాతం కేంద్ర వాటా ఉండాలని విజ్ఞప్తి చేశారు. పీఎం ఆవాస్ యోజన కింద గత బీఆర్ఎస్ ప్రభుత్వం వద్దనడంతో కేటాయింపులు లేవని... ఆ పథకం కింద తక్షణమే గృహాలు మంజూరు చేయాలని సీతక్క కోరారు. పీఎంజీఎస్‌వై రోడ్లకు అటవీ అనుమతులు ప్రధాన అడ్డంకిగా ఉన్నాయని, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు వినతిపత్రం అందజేశామని తెలిపారు. తెలంగాణలో జల్ సంచార్ విభాగంలో 13 జాతీయ అవార్డులు సాధించడం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని సీతక్క పేర్కొన్నారు.

## మూడు నెలల్లో ఎన్నికలు రావొచ్చు.. డీఎంకే శ్రేణులకు స్టాలిన్ పిలుపు

మొదటిపేజీ తరువాయి - బెంజమిన్‌తో పాటు పలువురు ఏఐఏడీఎంకే నేతలు, కార్యకర్తలు డీఎంకేలో చేరారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న టీవీకే ప్రభుత్వానికి సొంతంగా మెజారిటీ లేదన్నారు. పార్టీకి 108 స్థానాలే వచ్చాయని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇతర పార్టీల మద్దతుతోనే కొనసాగుతోందన్నారు. ఇటీవల వరకు డీఎంకే కూటమిలో ఉన్న కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ మద్దతుతోనే ప్రభుత్వం నడుస్తోందని చెప్పారు. అలాంటి ప్రభుత్వం ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేమన్నారు. ఎప్పుడు కూలిపోతుందో తెలియదని వ్యాఖ్యానించారు. అందుకే పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధం కావాలని స్టాలిన్ సూచించారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత కాకుండా, ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పని ప్రారంభించాలని కోరారు. డీఎంకేను మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. టీవీకే ప్రభుత్వంపై కూడా స్టాలిన్ విమర్శలు గుప్పించారు. గత నెల రోజులుగా రాష్ట్రంలో అభివృద్ధి మందగించిందన్నారు. పెట్టుబడిదారులు ఇతర రాష్ట్రాలకు వెళుతున్నారని ఆరోపించారు. మహిళలపై నేరాలు, మాదకద్రవ్యాల కేసులు, దోపిడీలు, పెట్రోల్ బాంబు దాడులు, విద్యుత్ కోతలు పెరిగాయని విమర్శించారు. ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ కూడా ప్రభుత్వంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు తమిళనాడులో ఉన్న సుపరిపాలన ఇప్పుడు కనిపించడం లేదన్నారు. ప్రజలు విద్యుత్, తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం పాలన కంటే ప్రచారంపైనే ఎక్కువ దృష్టి పెడుతోందని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాలు సభలా కాకుండా సినిమా షూటింగ్‌లా మారిపోయాయని ఎద్దేవా చేశారు.

# అఫ్ఘానిస్థాన్‌పై పాకిస్థాన్ డబుల్ ట్యాప్ ఎటాక్.. చిన్నారులు సహా 35 మంది మృతి




అంతర్జాతీయ వేదికపై అమెరికా, ఇరాన్ (ఖూ, ×ఖీుఅ) దేశాల మధ్య శాంతిని నెలకొల్పేందుకు మధ్యవర్తిత్వం వహిస్తూ ప్రశంసలు అందుకుంటున్న పాకిస్థాన్ (ఖుఎఅర్ఖుఅ).. తన సొంత సరిహద్దుల్లో మాత్రం అఫ్గానిస్థాన్ పై భీకర దాడులకు పాల్పడుతోంది. ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుల్లో పాకిస్థాన్ సైన్యం తాజాగా జరిపిన వైమానిక దాడుల్లో కనీసం 35 మంది మరణించారు. మృతులంతా ఉగ్రవాదులేనని పాకిస్థాన్ వాదిస్తుండగా.. అమాయక పౌరులు, చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని అఫ్గానిస్థాన్ ఆరోపిస్తున్నది. ఈ దాడుల్లో పాకిస్థాన్ సైన్యం అనుసరించిన వివాదాస్పద 'డబుల్ ట్యాప్ వ్యూహం తీవ్ర విమర్శలకు దారితీసింది. సైనిక పరిభాషలో 'డబుల్ ట్యాప్' అంటే ఒకే ప్రదేశంపై కొద్ది సమయం వ్యవధిలో రెండోసారి దాడి చేయడం. దీన్ని అత్యంత క్రూరమైన, అమానవీయమైన వ్యూహంగా పరిగణిస్తారు. ఎందుకంటే మొదటి దాడి తర్వాత సహాయక చర్యల కోసం వచ్చే సిబ్బంది, వైద్యులు, పౌరులను లక్ష్యంగా చేసుకుని రెండో దాడి జరుపుతారు. భారత కాలమానం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి 12:30 గంటలకు పాకిస్థాన్ వైమానిక దళం ఫైటర్ జెట్‌లు అఫ్గానిస్థాన్‌లోని పక్తికా, పక్తియా, కునార్ జిల్లాల్లోని ఇళ్లు, మసీదులపై బాంబులు వేశాయి. సరిగ్గా 25 నిమిషాల తర్వాత అంటే 12:55 గంటలకు శిథిలాల కింద చిక్కుకున్న మహిళలు, పిల్లలను కాపాడేందుకు గ్రామస్థులు పరుగెత్తుకురాగా.. పాకిస్థాన్ సైన్యం రెండోసారి బాంబుల వర్షం కురిపించింది. ఈ రెండో దాడితో మృతులు, క్షతగాత్రుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. వందకుపైగా క్షతగాత్రులతో ఆస్పత్రులు నిండిపోయాయి. గతవారం కరాచీలో తమ సైనిక దళాలపై జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగానే ఈ దాడులు జరిపినట్లు పాకిస్థాన్ ప్రకటించింది. తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ నుంచి విడిపోయిన జమాత్-ఉల్-అహ్రార్ ఉగ్రవాదుల స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిపామని, ఈ దాడుల్లో 29 మంది ఉగ్రవాదులు హతమయ్యారని పాకిస్థాన్ సమాచార శాఖ మంత్రి అత్తావుల్లా తారర్ తెలిపారు. అయితే పాకిస్థాన్ వాదనను ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఇది పిరికిపందల చర్య అని, పాకిస్థాన్ దురాక్రమణకు పాల్పడిందని తాలిబన్ ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ మండిపడ్డారు. ఈ దాడుల్లో 35 మందికిపైగా అమాయక పౌరులు మరణించారని, వీరిలో 4 నుంచి 9 ఏళ్ల వయసున్న చిన్నారులు, వృద్ధులు ఉన్నారని ఆయన తెలిపారు. పాకిస్థాన్‌పై దాడి జరిగినప్పుడు ఆ ప్రాంతంలో ఎలాంటి ఉగ్రవాదులు లేరని, సహాయక చర్యల్లో పాల్గొంటున్న మాపైనే రెండోసారి బాంబు వేశారని అన్నారు. ప్రపంచాన్ని తప్పుదోవ పట్టించేందుకు పాకిస్థాన్ అబద్ధాలు చెబుతోంది" అని దాడిలో గాయపడిన ఒక స్థానికుడు ఆవేదన వ్యక్తంచేశాడు. కాగా అఫ్గానిస్థాన్‌లో 2021లో తాలిబన్‌లు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పాక్-అఫ్గాన్ సంబంధాలు ఉద్రిక్తంగానే ఉన్నాయని, సరిహద్దుల్లో ఉగ్రవాద కార్యకలాపాలకు ఆఫ్ఘనిస్థాన్ ఆశ్రయం ఇస్తోందని పాకిస్థాన్ ఆరోపిస్తుండగా.. తమ భూభాగంలో ఉగ్రవాదులు ఎవరూ లేరని తాలిబన్‌లు స్పష్టం చేస్తున్నారు. గత 9 నెలల్లో పాకిస్థాన్ జరిపిన దాడుల్లో సుమారు 570 మంది అమాయక అఫ్గాన్ పౌరులు ప్రాణాలు కోల్పోయారని నివేదికలు చెబుతున్నాయి. ఒకవైపు అంతర్జాతీయ శాంతిదూతగా వ్యవహరిస్తూ మరోవైపు పొరుగు దేశంపై దాడులకు పాల్పడటం పాకిస్థాన్ ద్వంద్వ వైఖరిని స్పష్టంచేస్తోంది.

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
మంగళవారం 30-06-2026

# సమస్యలకు నిలయాలుగా ప్రభుత్వ పాఠశాలలు

విద్యార్థులకు తక్షణమే యూనిఫామ్ అందించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారా సింగ్



**జూన్ 29 నిజం న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ పాఠశాలలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఇంకా 10 శాతం పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు ఇవ్వలేదని వారు అన్నారు ఆరవ తరగతి ఎనిమిదవ తరగతి హింది పాఠ్యపుస్తకాలు అదే విధంగా విద్యార్థులకు దుస్తులు తక్షణమే పంపిణీ చేయాలని వారు అన్నారు విద్యార్థులకు కనీసం సరిపోను బట్ట ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వట్లేదని వారు మండిపడ్డారు ఒక విద్యార్థికి ఒక జతకు కుట్టుకొని 33 రూపాయలు మాత్రమే ఇవ్వడం వల్ల బట్టలు కుట్టడానికి ఎవ్వడు ముందుకు రావట్లేదని వారు ప్రభుత్వాన్ని విమర్శించారు అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో బాత్రూములు మరుగుదొడ్లు లేక విద్యార్థులు అనేక ఇబ్బందుల గురవుతున్నారని వారన్నారు తక్షణమే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సరిపోయే మరుగుదొడ్లు బాత్రూంలో నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ ప్రసాద్ శ్రీనివాసులు రవీందర్ మనోజ్ అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై ఆవులు గేదెలు ధర్మపురి కి వచ్చేభక్తులకు మరియు పట్టణవాసులకు ఇబ్బందులు.



ధర్మపురి నియోజకవర్గ ప్రతినిధి **జూన్ 29 నిజం న్యూస్:** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో పోలీస్ శాఖ వారు మరియు మున్సిపల్ శాఖ వారు ఆవులు మరియు గేదెల యజమానులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడం లేదు. వాటి వల్ల ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి వచ్చే భక్తులకు మరియు పట్టణ ప్రజలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఇబ్బందికరంగా మారుతున్నాయి ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకునే వారు లేకుండా పోయారు అని పట్టణ వాసులు అంటున్నారు

# మెదక్ జిల్లా కలెక్టర్‌కు వినతి

ఎలకుర్తి గ్రామం వరకు బస్సు సౌకర్యం కల్పించాలి

మాజీ ఎంపీటీసీ లకావత్ మోహన్



టేక్మాల్, **జూన్ 29 నిజం న్యూస్:** మెదక్ డిపో నుండి కొడపాక వరకు ప్రస్తుతం నడుస్తున్న ఆర్టీసీ బస్సు సర్వీసును, ఎలకుర్తి గ్రామం వరకు పొడిగించాలని కోరుతూ మాజీ ఎంపీటీసీ లఖావత్ మోహన్ సోమవారం మెదక్ జిల్లా కలెక్టర్‌కు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం మెదక్ నుండి కొడపాక వరకు మాత్రమే బస్సు నడుస్తోందని, దీనివల్ల ఎలకుర్తి మరియు దాని పరిసర గ్రామ ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ బస్సు సర్వీసును ఎలుకుర్తి వరకు పొడిగించి, అక్కడి నుండి ప్రయాణికులను తీసుకొని కొడపాక మీదుగా తిరిగి మెదక్ వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

**పలు గ్రామాలకు లబ్ధి:** బస్సు సర్వీసును ఎలకుర్తి వరకు పొడిగించడం ద్వారా ఆ మార్గంలో ఉన్న పలు గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఎనికే పల్లి, చంద్రు తాండ,వసురాం తాండ,లక్ష్మణ్ తాండ, అచ్చన్నపల్లి,శేరిపల్లి, ఎలకుర్తి, చల్లపల్లి, కొరంపల్లి,తదితర గ్రామాల ప్రజలకు, విద్యార్థులకు లబ్ది చేకూరుతుందని ఈ వినతి పత్రంలో పేర్కొన్నారు.

# దళారుల నుండి రైతులకు డబ్బులు ఇప్పించాలి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్



నాగర్ కర్నూల్ **జూన్ 29 నిజం న్యూస్:** బిజినపల్లి మండలంలో దాదాపు పది గ్రామాలకు సంబంధించిన రైతుల యొక్క వడ్లను కొనుగోలు చేసి మోసం చేసిన వ్యక్తుల నుండి డబ్బులు ఇప్పించాలని సోమవారం కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అరవింద్ శివాజీ హసన్ అనే ముగ్గురు కలిసి దాదాపు 150 మంది రైతులతో వడ్లు కొనుగోలు చేశారని వారందరికీ దాదాపు 6 కోట్ల వరకు డబ్బులు ఇవ్వాల్సి ఉందని అన్నారు డబ్బులు ఇవ్వకుండా ఖాళీ చెక్కులు ఇచ్చారని తీరా బ్యాంకులో కెళ్ళి చెక్కులను మార్పిడి చేసుకుందామంటే అకౌంట్లో డబ్బులు లేవని బ్యాంకు అధికారులు తెలుపగా రైతులు లబోదిబోమంటున్నారని అన్నారు ఇట్టి విషయాన్ని బిజినపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అక్కడి పోలీస్ అధికారులు సక్రమంగా స్పందించకపోవడంతో కలెక్టర్ కి మొరపెట్టుకునేందుకు రైతులు రావడం జరిగిందని అన్నారు ఇట్టి విషయంపై కలెక్టర్ జిల్లా ఎస్పీ తో ఫోన్లో మాట్లాడారు అనంతరం రైతులందరూ ఎస్పీ ని కలవగా నిందితుల నుండి డబ్బులు రికవరీ చేయించేందుకు ప్రయత్నం చేస్తామని స్పెషల్ టీం ఏర్పాటు చేస్తామని వారి బ్యాంకు ఖాతాలను ఫ్రీజింగ్ లో పెడతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్ రైతులు పాల్గొన్నారు

# ఆర్థిక సాయం అందజేసిన గల్ఫ్ సేవా సమితి



బుగ్గారం / జగిత్యాల జిల్లా, **జూన్ 29 నిజం న్యూస్:** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని గల్ఫ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఇటీవల గుండెపోటుతో గల్ఫ్‌లో కన్నుమూసిన సాటి గల్ఫ్ కార్మికుడు పులి మహేష్ కుటుంబానికి సోమవారం రూ. 72,100 (డెబ్బై రెండు వేల వంద రూపాయలు) ఆర్థిక సాయం అందజేశారు. వారి వంతు సహాయంగా గల్ఫ్ కార్మికులందరం కలిసి తల కొంత డబ్బు సేకరించి మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా అందించారు.అమరుడైన మహేష్ లేని లోటు ఎప్పటికీ తీరనిదని అన్నారు. మహేష్ మంచి తనం గుర్చి గుర్తు చేసుకున్నారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మేము అందించిన ఈ చిన్న సహాయం వారి బాధను తీర్చలేకపోయినా, కష్టకాలంలో వారు ఒంటరిగా లేరనే భరోసాను అందిస్తుందని విశ్వసిస్తున్నామని పేర్కొన్నారు. భగవంతుడు మహేష్ ఆత్మకు శాంతిని ప్రసాదించి, వారి కుటుంబ సభ్యులకు ఈ తీరని విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా వారంతా కోరుకున్నారు.ఈ సేవాకార్యంలో భాగస్వాములై తమ వంతు సహాయాన్ని అందించిన ప్రతి ఒక్క గల్ఫ్ సేవా సమితి -- బుగ్గారం సభ్యులకు కార్యవర్గం, గ్రామ ప్రముఖులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# వడ్డేపల్లి ఎంక్లేవ్ ఓనర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పి ఎస్ ఆర్ కే భగవాన్



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, జూన్ 29:** కూకట్పల్లి వివేకానంద నగర్ లోని వడ్డేపల్లి ఎంక్లేవ్ ఓనర్స్ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా పి ఎస్ ఆర్ కె భగవాన్ నియమితులయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా కే సురేష్ కుమార్, ఏ రఘునాథ్ చక్రవర్తి, ప్రధాన కార్యదర్శిగా ఏ రామశేషగిరిరావు, కోశాధికారిగా టి మల్లేశ్వరరావు, సంయుక్త కార్యదర్శిగా ఏ వీరేశప్ప, జి నాంచారయ్య, కార్యవర్గ సభ్యులుగా శ్రీకృష్ణమోహన్, భువన ప్రసాద్, జీవి సాగర్, కె ఎన్ ఎం శ్రీనివాస్, ఎం దాసిరెడ్డి, జయ జ్యోతిర్మయి, సుబ్బారెడ్డి, డాక్టర్ సూర్య ప్రకాష్ తదితరులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పీఎస్ఆర్కే భగవాన్ మాట్లాడుతూ వడ్డేపల్లి ఇంట్లో ఓనర్ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా తనకు మరో అవకాశం కల్పించి నందుకు సంక్షేమ సంఘం అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని చెప్పారు. అలాగే కాలనీవాసులకు కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# తాను చదువుకున్న పాఠశాలను మరువని మాజీ విద్యార్థి చిన్నారి విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ!

మరికల కొత్తూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అభినందనలు తెలిపిన దాత సాయికుమార్!

కష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు: విద్యార్థులకు దిశానిర్దేశం!




వెంకటాపురం (నూగూరు), **జూన్ 29 నిజం న్యూస్:** తాను అక్షరాభ్యాసం చేసిన ప్రభుత్వ పాఠశాలను మరువకుండా పూర్వ విద్యార్థి గడ్డం సాయికుమార్ తన సేవాభావాన్ని చాటుకున్నారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం మరికల కొత్తూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సోమవారం సందర్శించిన ఆయన, అక్కడి విద్యార్థులకు పుస్తకాలు, రాసే పరికరాలను పంపిణీ చేసి అభినందనలు అందుకున్నారు. ప్రస్తుతం ఒక ఔషధ తయారీ సంస్థలో ఉద్యోగం చేస్తున్న సాయికుమార్, తనకు విద్య నేర్పిన పాఠశాలకు కృతజ్ఞతగా ఈ విద్యా సామగ్రిని అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ చిన్న సహాయం విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వులు నింపడమే కాకుండా, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం ఎంత ముఖ్యమో చాటిచెప్పింది.

**క్రమశిక్షణతో చదివితేనే విజయం:** ఈ సందర్భంగా విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడిన సాయికుమార్, కష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని సూచించారు. క్రమశిక్షణతో ఉంటూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పెద్దలను గౌరవిస్తే విజయం తప్పకుండా సొంతమవుతుందని విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. ఆయన మాటలు చిన్న పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపాయి. చదువుకున్న పాఠశాలను మరువకుండా తిరిగి వచ్చి విద్యార్థులకు చేయూతనివ్వడం ఆదర్శనీయమని పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు, స్నేహితులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుర్సం కన్నయ్య, పంచాయితీ కార్యదర్శి చిడెం నరేష్, ఉప సర్పంచ్ బాలసాని రాంప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలు బొజ్జ మీనాక్షి, ఉపాధ్యాయుడు కాపుల విజయ్, గ్రామ యువత మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ చెక్కుల పంపిణీ

అవినీతికి తావులేదన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్ ధర్మసాగర్ **జూన్ 29 నిజం న్యూస్:** పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా అమలు చేస్తామని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిఅన్నారు.

**ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో**

ఆదివారం నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ధర్మసాగర్ మండలానికి చెందిన 26 మంది కల్యాణ లక్ష్మి--షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.26,03,016 విలువైన చెక్కులు, అలాగే 39 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) లబ్ధిదారులకు రూ.14,25,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.అదేవిధంగా ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన భూక్య వసంత అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ.2.50 లక్షల ఎల్ఓసీ మంజూరుతో కుటుంబసభ్యులకు అందజేశారు.అలాగే ముప్పారం గ్రామంలో రెండు అంగన్‌వాడీ భవననిర్మాణాలకు సంబంధించిన మంజూరు పత్రాన్ని స్థానిక సర్పంచ్‌కు ఎమ్మెల్యే అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ,కల్యాణలక్ష్మిపథకం పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు గొప్ప ఆర్థిక భరోసా కల్పిస్తున్న పథకమని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వంఅందిస్తున్న రూ.1,16,000 ఆర్థిక సహాయం పేద కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో రైతులు, మహిళలు, పేద వర్గాల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి అనేక సంక్షేమపథకాలను అమలు చేస్తోందన్నారు.మహిళలకుఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి పథకాలు విజయవంతంగా కొన సాగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంపై అప్పుల భారం ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి పేదల సంక్షేమానికేప్రాధాన్యమిస్తున్నారని తెలిపారు. పెళ్లి జరిగిన వెంటనే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకుదరఖాస్తుచేసుకోవాలనిమూడు నెలల్లోనే దరఖాస్తుల పరిష్కారం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని, అర్హులైన లబ్ధిదారులకు



ప్రభుత్వ పథకాలు నేరుగా అందుతాయని స్పష్టం చేశారు.అధికారులు, ప్రజా ప్రతినిధులు నిజాయితీగా పని చేయాలని, అవినీతిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోనని హెచ్చరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యధిక నిధులతో స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈకార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీవో, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాల ట్రాఫిక్ సమస్యల నివారణకు సమగ్ర కార్యాచరణ

కీలక ఆదేశాలు జారీ చేసిన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్.



**నిజం న్యూస్ సైబరాబాద్ జూన్ 29:** వర్షాకాలంలో ట్రాఫిక్ అంతరాయాలు, వాటర్ లాగింగ్ సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్., అధ్యక్షతన జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్‌సీఎస్‌సీ సీఈఓ నవేద్, ట్రాఫిక్ అడ్మిన్ ఏడీసీపీ నరేందర్, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ట్రాఫిక్ డీసీపీలు, ఏడీసీపీలు, ఏసీపీలు, ఎస్‌హెచ్‌వోలు పాల్గొన్నారు. సమావేశంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని వాటర్ లాగింగ్ ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని సమస్యలను వేగంగా పరిష్కరించాలని సూచించారు. గ్రేహౌండ్స్ మరియు ఆక్టోపస్‌కు చెందిన సుమారు 150 మంది సిబ్బందిని ట్రాఫిక్ విధుల్లో పోలీస్ స్టేషన్‌ల వారీగా ఎలా వినియోగిస్తున్నారనే అంశంపై సమీక్ష నిర్వహించి, అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజలతో నేరుగా మమేకమై ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న గ్రేహౌండ్స్, ఆక్టోపస్‌కు చెందిన సుమారు 150 మంది సిబ్బంది పనితీరును కూడా కమిషనర్ సమీక్షించారు. వారికి కేటాయించిన విధులు, ట్రాఫిక్ నియంత్రణలో వారి పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలు, వర్షాకాలంలో స్పందన తీరు వంటి అంశాలపై అధికారులతో చర్చించి, మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేలా అవసరమైన సూచనలు చేశారు. జంక్షన్ల వద్ద ఫ్రీ లెఫ్ట్‌లు, యూ-టర్న్‌లను అడ్డుకునే వాహనాలపై, రాంగ్ రూట్‌లో ప్రయాణించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట ప్రత్యేక బారికేడ్లు ఏర్పాటు చేయాలని కమిషనర్ ఆదేశించారు. వాటర్ లాగింగ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం సమస్యలు తలెత్తే ప్రాంతాలపై సమగ్ర మాస్టర్ డాక్యుమెంట్ సిద్ధం చేయాలని సూచించారు. అలాగే, రోడ్డు కటింగ్ పనులు చేపట్టే ముందు ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుని ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళికలను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. విప్రో జంక్షన్, డీఎల్ఎఫ్ జంక్షన్, షాపూర్ నగర్, కూకట్‌పల్లి వై-జంక్షన్, మియాపూర్, నిజాంపేట్ ప్రాంతాల్లో జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించి, పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రాత్రి వేళల్లో విధులు నిర్వహించే ట్రాఫిక్ సిబ్బంది తప్పనిసరిగా రిఫ్లెక్టివ్ జాకెట్లు, రెయిన్ కోట్లు ధరించాలని కమిషనర్ ఆదేశించారు. వర్షాకాలంలో ప్రజలకు సురక్షితమైన, అంతరాయం లేని ప్రయాణాన్ని అందించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, ట్రాఫిక్ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు.

# కబ్జాదారుల గుప్పిట్లో 50 కోట్ల జవీజ(GHMC) బల్దియా భూమి!

శేరిలింగంపల్లి చందానగర్‌లో 4 వేల గజాల స్థలం ఆక్రమణ


అడ్డగోలుగా ప్రహరీ కూల్చి ఆక్రమించిన జవీజ అధికారుల మొద్దునిద్ర

బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో మహిళా భవనం కు,ఫంక్షన్ హాల్ కోసం భూమి కేటాయిస్తే కాంగ్రెస్ ప్రభుత్వంలో కబ్జాదారుల పాలు


కలెక్టర్ ఇచ్చిన అధికారిక పత్రంలు ఇచ్చిన చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న సీఎంసీ యంత్రాంగం

ప్రజాప్రతినిధి అండతో మున్సిపల్ అధికారుల తీరుపై మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి ధ్వజం

తక్షణమే ఉన్నతాధికారులు స్పందించకపోతే మహిళలతో కలిసి న్యాయపోరాటం తప్పదని హెచ్చరిక




**నిజం న్యూస్ శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 29:** మహిళమణుల అవసరాల కోసం కేటాయించిన సుమారు 50 కోట్ల విలువైన జవీజ భూమి కబ్జాదారుల పాలవుతున్నా మున్సిపల్ అధికారులు మొద్దునిద్ర వీడటం లేదు. కాపాడాల్సిన అధికారులే ప్రజాప్రతినిధి అండతో కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చందానగర్ డివిజన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ బాగోతం మున్సిపల్ అధికారుల అంతులేని నిర్లక్ష్యానికి, అధికార దుర్వినియోగానికి అద్దం పడుతోంది. సొంత భూమిని రక్షించుకోవడంలో విఫలమైన అధికారుల తీరుపై చందానగర్ మాజీ కార్పొరేటర్, న్యాయవాది బొబ్బ నవతారెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్,డిప్యూటీ కమిషనర్ కు,గత 2 సంవత్సరాలుగా పిర్యాదు చేస్తున్న పట్టించుకోవడం లేదు అని ఉన్నతాధికారులకు ఈ రోజు ఆమె ఘాటైన లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. చందానగర్ డివిజన్ కైలాష్ నగర్ కాలనీలోని సర్వే నెంబర్ 210లో సుమారు 4 వేల గజాల స్థలం ఉంది. దీని బహిరంగ మార్కెట్ విలువ దాదాపు రూ. 50 కోట్లు ఉంటుంది. ఈ స్థలంలో మహిళా భవనం, మోడల్ మార్కెట్, ఫంక్షన్ హాల్ నిర్మించేందుకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ 2018 (మార్చి 7న), 2019 (మే 5న) ప్రొసీడింగ్స్ (రాజ1/3076/2016) ద్వారా మున్సిపల్ కార్పొరేషన్‌కు కేటాయించారు. దీని ప్రకారం 2019లోనే కార్పొరేషన్ అధికారులు ఆ స్థలానికి ప్రహరీ గోడ నిర్మించి, గేటు కూడా ఏర్పాటు చేశారు. అయితే, కబ్జాదారులు 2022 ఆగస్టు 10న, 2024 ఫిబ్రవరి 9న దౌర్జన్యంగా ఆ ప్రహరీని కూల్చేశారు. ఇంత జరుగుతున్నా స్థానిక మున్సిపల్ అధికారులు చోద్యం చూశారే తప్ప




చర్యలు తీసుకోలేదు. స్థలం ఆక్రమణకు గురవుతుండటంపై మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి ఆర్టీఐ కింద దరఖాస్తు చేయగా.. అధికారులు అత్యంత బాధ్యతారాహిత్యంగా బదులిచ్చారు. అది మాది కాదు ప్రభుత్వ భూమి అని, దానికి సంబంధించిన వివరాలు తమ వద్ద లేవని తప్పుడు సమాచారం ఇచ్చారు. దీంతో ఆమె స్వయంగా కలెక్టర్ ఇచ్చిన ప్రొసీడింగ్స్ కాపీలను జతచేసి.. 2024లో అప్పటి డెప్యూటీ కమిషనర్, మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్లకు ఫిర్యాదు చేశారు. 2025 నవంబర్‌లో సైతం జోనల్ కమిషనర్‌కు మరోసారి వినతిపత్రం ఇచ్చారు. అయినా ఉన్నతాధికారుల్లో ఉలుకూ పలుకూ లేదు. మున్సిపల్ అధికారుల ఉదాసీనతను ఆసరాగా చేసుకున్న కొందరు, అదే స్థలంలో టీజీఎస్పీడీసీఎల్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి తెరతీశారు. దీనిపై నవతారెడ్డి ఆర్టీఐ ద్వారా విద్యుత్ శాఖను వివరణ కోరగా.. ఆ భూమికి సంబంధించి తమ వద్ద ఎలాంటి అధికారిక కేటాయింపు పత్రాలు లేవని,ప్రజాప్రతినిధుల సూచనతో నిర్మాణం చేశామని సమాధానమిచ్చారు. ఇదే విషయమై మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులను నిలదీయగా.. తాము విద్యుత్ శాఖకు హెచ్ఎంసీ యాక్ట్ యూ బై ఎస్ 635 కింద నోటీసులు ఇచ్చామని చేతులు దులుపుకున్నారు. కోట్లాది రూపాయల భూమిని ఆక్రమించి,ఎలాంటి అనుమతులు లేకుండా స్థలంలో పత్రాలు లేకుండా నిర్మాణాలు జరుగుతుంటే నోటీసులు ఇచ్చి వదిలేయడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట. ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తున్నా జీహెచ్ఎంసీ/సీఎంసీ అధికారులు చోద్యం చూస్తున్నారు. రూ.50 కోట్ల ప్రజా ధనాన్ని కబ్జాదారులకు ధారాదత్తం చేస్తున్నారు. కలెక్టర్ ప్రొసీడింగ్స్ ప్రకారం తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకుని, మహిళా భవనం, ఫంక్షన్ హాల్ నిర్మించాలి. ఉన్నతాధికారులు ఇప్పటికైనా మొద్దునిద్ర వీడి తక్షణమే అక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో మున్సిపల్ అధికారుల తీరును ఎండగడుతూ పెద్ద ఎత్తున మహిళ పోరాటం, న్యాయ పోరాటం చేస్తామని బొబ్బ నవతారెడ్డి హెచ్చరించారు.

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
మంగళవారం 30-06-2026



# పాత తరం హీరోయిన్లను మరిపించిన త్రిష!

దశాబ్దం పాటు స్టార్‌డమ్‌ను కాపాడుకోవడమే గొప్ప విషయంగా భావించే ఈ రోజుల్లో ఏకంగా 27 ఏళ్లుగా చిత్ర పరిశ్రమలో అగ్ర స్థానంలో కొనసాగడం అద్భుతం. దక్షిణాది సినిమా ఇండస్ట్రీలో సీనియర్ నటి త్రిష కృష్ణన్ సాధించిన ఈ ఘనత పాత కాలపు మహానటీమణుల సుదీర్ఘ ప్రస్థానాన్ని గుర్తుచేస్తోంది. నాటి తరం కథానాయికలు దశాబ్దాల పాటు వెండితెరను ఎలాగైతే ఏలారో? త్రిష సైతం అదే రీతిలో నటనతో? చరిష్మాతో నేటికీ ప్రేక్షకులను అలరిస్తూనే ఉంది. సాధారణంగా గ్లామర్ ప్రపంచంలో కొత్త తరం నటీమణుల రాకతో పాతవారు వెనకబడిపోవడం సహజం. కానీ త్రిష విషయంలో ఈ సమీకరణాలు మారిపోయాయి. 1999వ సంవత్సరం ప్రారంభంలో కెరీర్ ప్రారంభించిన అమ్మడు నాటి స్టార్ హీరోల నుండి నేటి తరం యంగ్ హీరోల వరకు అందరితోనూ స్క్రీన్ షేర్ చేసుకుంటూ దూసుకుపోతోంది. కాలం మారుతున్నా? ప్రేక్షకుల అభిరుచులు మారుతున్నా? త్రిష క్రేజ్ ఏమాత్రం తగ్గకపోవడం వృత్తిపై ఉన్న అంకితభావాన్ని స్పష్టం చేస్తోంది. త్రిష సమకాలీనులైన నయనతార, అనుష్క శెట్టి వంటి అగ్ర నటీమణులు కూడా పరిశ్రమలో దాదాపు 20 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నారు. వారు కూడా సౌత్ సినిమాపై తమదైన ముద్ర వేసినా.. అనుష్క సినిమాల సంఖ్య తగ్గింది. నయనతార కూడా సెలక్టివ్ గానే వెళ్తోంది. వీరితో పోలిస్తే త్రిష 27 ఏళ్ల కెరీర్ పూర్తి చేసుకున్నా? ఇప్పటికీ కమర్షియల్, పాన్-ఇండియా , భారీ బడ్జెట్ చిత్రాలలో బిజీగా అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో త్రిష తనను తాను నిరంతరం కొత్తగా ఆవిష్కరించుకుంటూ వచ్చింది. కెరీర్ ప్రారంభంలో గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా -వర్షం-, -నువ్వొస్తానంటే నేనొద్దంటానా- వంటి చిత్రాలతో నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకుంది. తదుపరి కాలంలో -96- , -పొన్నియిన్ సెల్వన్- వంటి చిత్రాలు కెరీర్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాయి. పాత్ర ఏదైనా ? అందులో లీనమైపోయే నైపుణ్యమే మూడు తరాల ప్రేక్షకులను ఆమెకు అభిమానులుగా మార్చింది. సావిత్రి, జమున, జయప్రద, శ్రీదేవి వంటి నటీమణులు మాత్రమే రెండు, మూడు దశాబ్దాల పాటు చిత్ర పరిశ్రమలో తిరుగులేని నాయికలుగా వెలిగారు. ఆ తర్వాత కాలంలో కథానాయికల ప్రాధాన్యత.. కెరీర్ స్పాన్ తగ్గుతూ వచ్చిన తరుణంలో త్రిష మళ్లీ ఆ పాత తరం సెంటిమెంట్‌ను, సుదీర్ఘ వైభవాన్ని పునరావృతం చేస్తుంది. నేటి గ్లామర్ ప్రపంచంలో ఒక నటి ఇంత కాలం పాటు టాప్ లీగ్‌లో కొనసాగడం అనేది అదృష్టం వల్ల సాధ్యం కాదు. అందుకు ఎనలేని కృషి, పట్టుదల ఎంతో అవసరం.

# ఈ పులులు పైలమేనా!?


**సేవ్ ద టైగర్స్-3**

**జియో హాట్‌స్టార్: స్ట్రీమింగ్ అవుతున్నది**



తారాగణం: ప్రియదర్శి, అభినవ్ గోమఠం, చైతన్యకృష్ణ, వెన్నెల కిషోర్, సీరత్ కపూర్, జోర్దార్ సుజాత, పావని గంగిరెడ్డి తదితరులు దర్శకత్వం: శ్రీరామ్

కుటుంబ కథలు అనగానే.. కష్టాలు, కన్నీళ్లే కళ్లముందు కదలాడుతాయి. అయితే, వెండితెరపై కామెడీని పండించిన ఫ్యామిలీ స్టోరీలూ ఉన్నాయి. భార్యాభర్తల మధ్య జరిగే చిన్నచిన్న గొడవల్ని సరదాగా చూపించాయి. ప్రేక్షకుల మోముపై నవ్వులు పూయించడంతోపాటు ఫ్యామిలీలో సర్దుకుపోవడాలు, కుటుంబ విలువలనూ నేర్పించాయి. ఇలాంటి కుటుంబ నేపథ్యంలో వచ్చిన తెలుగు వెబ్‌సిరీస్.. సేవ్ ద టైగర్స్. ఇప్పటికే వచ్చిన రెండు సీజన్లూ ప్రేక్షకులను బాగానే అలరించాయి. ఇటీవలే జియో హాట్‌స్టార్ వేదికగా.. మూడో సీజన్ కూడా విడుదలైంది. రికార్డ్ స్ట్రీమింగ్‌తో దూసుకెళ్తున్నది. కథలోకి వెళ్తే.. మొదటి సీజన్‌లో మొదలైన గంటా రవి, విక్రమ్, రాహుల్ స్నేహంతోపాటు.. వారి జీవితాల్లో అశాంతి, అసహనం కొనసాగుతూనే ఉంటుంది. ఎమ్మెల్యే కావాలనే ఆశతో ఎన్నికల్లో పోటీచేసి, ఆస్తులన్నీ పోగొట్టుకుంటాడు గంటా రవి (ప్రియదర్శి). భార్య హైమా (జోర్దార్ సుజాత) పోరు పడలేక బస్తీ నుంచి గేటెడ్ కమ్యూనిటీకి మారుతాడు. ఇక విక్రమ్ (చైతన్య కృష్ణ)కు విడాకులు ఇచ్చేందుకు సిద్ధమవుతుంది భార్య రేఖ (దేవయాని). ఈ కేసు వల్ల అతని ఉద్యోగం పోవడంతోపాటు స్టార్టప్ కంపెనీ కూడా మూతపడుతుంది. మరోవైపు రాహుల్ (అభినవ్ గోమఠం).. భార్య మాధురి (పావని గంగిరెడ్డి) కోరిక మేరకు రైటింగ్ ఆపేసి, బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరుతాడు. అయితే, నోటి దురుసు వల్ల కొద్ది రోజుల్లోనే ఉద్యోగాన్ని కోల్పోయి, హైదరాబాద్ వచ్చేస్తాడు. తమ కష్టాలు చెప్పుకోవడానికి ముగ్గురూ ఓరోజు బార్‌కు చేరుకుంటారు. మద్యం మత్తులో మరో ముగ్గురిని కిడ్నాప్ చేస్తారు. అయితే, ఆ కిడ్నాప్ అయినవాళ్లు కూడా వీళ్ల పోలికలతోనే ఉంటారు. అసలు.. వాళ్లెవరు? ఈ ముగ్గురితో.. ఆ ముగ్గురికి వచ్చిన సమస్యలు ఏంటి? ఇందులో ఇంద్రుడు (వెన్నెల కిషోర్) పాత్ర ఏమిటి? అసలు హీరోయిన్ హంసలేఖతో గంటా రవికి ఉన్న గొడవలు ఏమిటి? గేటెడ్ కమ్యూనిటీకి వెళ్దామని పోరు పెట్టిన హైమా.. అక్కడ ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నది? విక్రమ్-దేవయాని విడాకులకు దారితీసిన పరిస్థితులు ఏమిటి? రాహుల్‌పై వంద మంది అమ్మాయిలు ఎందుకు కేసులు పెట్టారు? రాహుల్ భార్య మాధురీ.. అబార్షన్ చేయించుకోవాలని ఎందుకు నిర్ణయించుకున్నది? ఈ ప్రశ్నలన్నిటికీ సమాధానమే..'సేవ్ ద టైగర్స్-3' కథ.



# ఫాంటసీ డ మిస్టరీ స్టోరీస్ బూమ్.. కొత్త జనరేషన్‌కు ఎందుకు ఇంత ఆకర్షణ?

ఈ మధ్య కాలంలో సినిమా ఇండస్ట్రీలో ఒక సరికొత్త ట్రెండ్ నడుస్తోంది. లవ్, యాక్షన్ సినిమాల కంటే ఎక్కువగా ప్రేక్షకులు 'ఫాంటసీ, మిస్టరీ, మైథాలజీ' కథల వైపు బాగా ఆకర్షితులవుతున్నారు. తాజాగా అభిషేక్ నామా డైరెక్షన్‌లో విరాట్ కర్ణ హీరోగా వస్తున్న 'నాగబంధం' అనే విజువల్ అడ్వెంచర్ సినిమాకు రిలీజ్ ముందే వస్తున్న క్రేజ్ దీనికి ఒక బెస్ట్ ఎగ్జాంపుల్. అసలు ఈ ఆధునిక డిజిటల్ యుగంలో కొత్త జనరేషన్ మన రూట్స్ వైపు ఎందుకు ప్రయాణిస్తోంది? ఈ జోనర్ కథల బూమ్‌కి గల అసలు కారణాలు ఏంటో చూద్దాం.. ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ అవేటెడ్ ఫాంటసీ అడ్వెంచర్ మూవీగా 'నాగబంధం' నిలిచింది. ఇక టీజర్, ట్రైలర్ మరియు సాంగ్స్‌తో ఈ సినిమా సృష్టించిన హడావుడి అంతా ఇంతా కాదు. జూలై 3న విడుదల కాబోతున్న ఈ చిత్రం రిలీజ్ కాకముందే భారీ థియేట్రికల్, నాన్ థియేట్రికల్ బిజినెస్ నమోదు చేసింది. నైజాంలో దిల్ రాజు, సీడెడ్‌లో శ్రీ గురు రాఘవేంద్ర, అలాగే ఓవర్సీస్ అండ్ నార్త్ ఇండియాలో జీ స్టూడియోస్ వంటి టాప్ డిస్ట్రిబ్యూటర్లు భారీ రేట్లకు ఈ సినిమా హక్కులను సొంతం చేసుకోవడం ఈ జోనర్‌కు ఉన్న క్రేజ్‌ను చెప్తోంది. ఈ డిజిటల్ యుగంలో యువత రోజూవారీ రొటీన్ లైఫ్, స్ట్రెస్ నుంచి కాసేపు బయటపడటానికి ఇష్టపడుతోంది. ఫాంటసీ, మిస్టరీ కథలు ప్రేక్షకులను ఒక కొత్త లోకంలోకి తీసుకెళ్తాయి. లార్జర్ దాన్ లైఫ్ విజువల్స్, వింత శక్తులు, నిధి అన్వేషణ వంటి కాన్సెప్టులు థియేటర్లలో ప్రేక్షకులకు ఒక సరికొత్త థ్రిల్‌ను అందిస్తున్నాయి. ఇక అందుకే థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ కోసం ఇలాంటి సినిమాలను చూడటానికే ప్రేక్షకులు ఎగబడుతున్నారు. కొత్త జనరేషన్ మన పురాణాలు, ఇతిహాసాల వెనుక ఉన్న సైన్స్ మరియు రహస్యాలను తెలుసుకోవడానికి చాలా కుతూహలం చూపిస్తోంది. ఇక మన ప్రాచీన సంస్కృతిలో దాగున్న గుప్తనిధులు, శపించబడిన దేవాలయాలు, నాగలోకం వంటి మిస్టరీ అంశాలకు నేటి సాంకేతికత జోడించి వెండితెరపై చూపిస్తుంటే యువత బాగా కనెక్ట్ అవుతోంది. ఫాంటసీ, మైథాలజీ కథలకు భాషతో సంబంధం ఉండదు. 'నాగబంధం' సినిమాను కూడా కేవలం తెలుగులోనే కాకుండా కన్నడ,తమిళం, కేరళ ఇలా సౌత్ మొత్తం మరియు నార్త్ ఇండియాలో భారీగా రిలీజ్ చేస్తున్నారు. ఇక కథలో ఉండే యూనివర్సల్ పాయింట్ వల్ల ఈ జోనర్ సినిమాలు దేశవ్యాప్తంగా అందరికీ సులువుగా కనెక్ట్ అయిపోయి బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్నాయి. రొటీన్ ఫార్ములా కథల కంటే భిన్నంగా, మన మూలాలను వెతుక్కుంటూ వెళ్లే ఫాంటసీ సినిమాలకు ప్రేక్షకులు ఎప్పుడూ బ్రహ్మరథం పడతారు. ఇక జూలై 3న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న 'నాగబంధం' కూడా అదే మ్యాజిక్‌ను రిపీట్ చేసి, కొత్త జనరేషన్‌కు మరింత ఫాంటసీ కిక్ ఇస్తుందని ఆశిద్దాం..

# జోరు పెంచిన నవీన్ పోలిశెట్టి

## ఏకంగా కోలీవుడ్ డైరెక్టర్ తో కొత్త మూవీ!

టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోగా గుర్తింపు తెచ్చుకున్న నవీన్ పోలిశెట్టి.. ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ లో జోరు పెంచారు. ముఖ్యంగా అటు స్టార్ డైరెక్టర్లతో అవకాశాలు కుదుర్చుకుంటూనే.. ఇటు కొత్త నిర్మాణ సంస్థలతో సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ బిజీగా మారిపోయారు. ఇక రెండు రోజుల క్రితమే టాలీవుడ్ బడా దర్శకులు , నిర్మాతలతో కలసి గెట్ టుగెదర్ లో సందడి చేసిన ఈయన తాజాగా పక్క ఇండస్ట్రీపై దృష్టి మరల్చడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అసలు విషయంలోకి వెళ్తే .. ఇటీవల మైత్రి మూవీ మేకర్స్ ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేకమైన గెట్ టుగెదర్ పార్టీలో ఇండియన్ సినీ ఇండస్ట్రీకి చెందిన దిగ్గజ దర్శకులు ఒకే చోట చేరి సందడి చేశారు. ఇక వీరందరిని ఒకే చోట నిలబెట్టి నా లైఫ్ లోనే అత్యంత కాస్ట్లీ యెస్ట్ ఫ్రేమ్ ఇదే . మొత్తం రూ.5,500 కోట్ల ఫ్రేమ్ అంటూ నవీన్ తనదైన శైలిలో ఫన్నీ కామెంట్స్ చేసి అందరిని ఆకట్టుకున్నారు. అయితే ఇప్పుడు అదే మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో తన కొత్త ప్రాజెక్టుకి శ్రీకారం చుట్టారు నవీన్ పోలిశెట్టి. గత కొన్ని రోజులుగా ప్రముఖ కోలీవుడ్ డైరెక్టర్ తో మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో నవీన్ పోలిశెట్టి ఒక సినిమా చేయబోతున్నారు అంటూ వార్తలు రాగా.. తాజాగా ఇప్పుడు ఇది కన్ఫర్మ్ అయినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కోలీవుడ్ డైరెక్టర్ ఆంటోనీ భాగ్యరాజు దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో నవీన్ పోలిశెట్టి తన కొత్త సినిమాను చేయబోతున్నట్లు సమాచారం. మొత్తానికైతే అటు గెట్ టుగెదర్ పార్టీ ఈయనకు బాగా కలిసొచ్చింది అనే కామెంట్లు ఆడియన్స్ నుంచి వ్యక్తం అవుతున్నాయి.. మరి ఈ కోలీవుడ్ డైరెక్టర్ తో నవీన్ పోలిశెట్టి ఎలాంటి సబ్జెక్టుతో మన ముందుకు రాబోతున్నారు అనే విషయంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. అంతేకాదు త్వరలోనే ఈ విషయంపై అఫీషియల్ అనౌన్స్మెంట్ వెలువడనుంది. నవీన్ పోలిశెట్టి కెరియర్ విషయానికి వస్తే.. కామెడీ హీరోగా గా భారీ పాపులారిటీ అందుకున్న ఈయన.. నటుడిగా, స్క్రీన్ రైటర్ గా కూడా మంచి పేరు సొంతం చేసుకున్నారు. ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ అనే చిత్రంతో అరంగేట్రం చేసిన నవీన్ .. జాతి రత్నాలు సినిమాతో బ్లాక్ బస్టర్ విజయాన్ని తన ఖాతాలో వేస్తున్నారు.. ఇకపోతే 2023లో విడుదలైన మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి చిత్రంలో అనుష్క శెట్టితో కలిసి స్టాండప్ కమెడియన్ గా నటించి మెప్పించారు. కొంతకాలం గ్యాప్ తీసుకొని మళ్ళీ 2025లో అనగనగా ఒక రాజు చిత్రంలో మీనాక్షి చౌదరి సరసన నటించి ఆకట్టుకున్నారు. ఇక ఇప్పుడు కొత్త ప్రాజెక్టులతో మరిన్ని సక్సెస్ లు అందుకోవాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.



# ఊహించని రోజు రాబోతున్న ఆదర్శ కుటుంబం.. వర్కౌట్ అయ్యేనా?

**ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన విషయం అక్టోబర్ 2వ తేదీన ప్రతి ఒక్కరి ఆదర్శ కుటుంబం తలుపులు తెరుచుకోబోతున్నాయి అంటూ సినిమా రిలీజ్ డేట్ ప్రకటిస్తూ అంచనాలు పెంచేశారు.**



టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో ఫ్యామిలీ స్టార్ గా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న వెంకటేష్ ఈ వయసులో కూడా వరుస పెట్టి సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. ముఖ్యంగా తన సినిమాలతో ఆడియన్స్ను అలరించడమే కాకుండా భారీ బ్లాక్ బాస్టర్ విజయాలను తన ఖాతాలో వేసుకుంటూ యంగ్ హీరోలను ఆశ్చర్యపరుస్తున్నారు. ముఖ్యంగా నేటితరం హీరోలకి పోటీ ఇస్తూ ఫ్యామిలీ జోనర్ ను ఎంచుకొని అటు ఫ్యామిలీ ఆడియన్స్ దగ్గరైన వెంకటేష్ మరో ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకటేష్ సినిమా ప్రకటించిన రోజు నుంచే అంచనాలు పీక్స్ కి చేరిపోయాయి. అలాంటిది ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన మరో అప్డేట్ సినిమాపై క్యూరియాసిటీనీ పెంచేసింది. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ లాక్ చేస్తూ వెంకటేష్ పోస్ట్ పంచుకున్నారు. ఈ మేరకు విక్టరీ వెంకటేష్ తన ఎక్స్ ఖాతా ద్వారా ఆదర్శ కుటుంబం సినిమా రిలీజ్ డేట్ ను ప్రకటించారు. ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన విషయం అక్టోబర్ 2వ తేదీన ప్రతి ఒక్కరి ఆదర్శ కుటుంబం తలుపులు తెరుచుకోబోతున్నాయి అంటూ సినిమా రిలీజ్ డేట్ ప్రకటిస్తూ అంచనాలు పెంచేశారు. ఇకపోతే రిలీజ్ డేట్ ప్రకటించారు.. మరి ఆ రిలీజ్ డేట్ సమయం సరైనదేనా అనే కామెంట్లు అభిమానుల నుండి వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే అక్టోబర్ 2 గాంధీ జయంతి ..ఆరోజు మాత్రమే సెలవు. కానీ అక్టోబర్ 11 నుండి అక్టోబర్ 20 వరకు దేవీ శరన్నవరాత్రుల సమయం.. ఆ సమయంలో మొత్తం హాలిడేస్ ఉంటాయి. ప్రేక్షకులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ సినిమాను చూడడానికి వీలుంటుంది. అలాంటిది ఈ సమయాన్ని ఉపయోగించుకోకుండా అక్టోబర్ 2న మాత్రమే రిలీజ్ చేయడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు..అందుకే నిర్మాతలు విడుదల తేదీ పై పునరాలోచన చేయాలి అని కూడా కామెంట్ చేస్తూ ఉండడం గమనార్హం. మరి అభిమానుల అభిప్రాయాలను నిర్మాతలు దృష్టిలో పెట్టుకుంటారా ? లేక అదే రోజు విడుదల చేస్తారా? అన్నది తెలియాల్సి ఉంది. త్రివిక్రమ్ - వెంకటేష్ కాంబినేషన్లో వస్తున్న ఆదర్శ కుటుంబం ఏకే 47 సినిమా విషయానికొస్తే.. ఇందులో శ్రీనిధి శెట్టి హీరోయిన్గా నటిస్తోంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్ పై సూర్యదేవర రాధాకృష్ణ నిర్మిస్తున్నారు. ఇదిలా ఉండగా మరొకవైపు ఈ సినిమా స్టోరీ పై కాపీ ఆరోపణలు వినిపిస్తూ ఉండడం గమనార్హం. వాస్తవానికి దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ హాలీవుడ్ చిత్రాలను కాపీ కొడతారనే ఆరోపణలు ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి. ఇక ఆయన రూపొందించిన ఎన్నో సినిమాలకు ఇలాంటి విమర్శలే వచ్చాయి. ఇక ఇప్పుడు ఆదర్శ కుటుంబం హౌస్ నెంబర్ 47 మూవీకి కూడా అదే రూమర్స్ వస్తున్నాయి. ఈ సినిమా ఇటీవల వచ్చిన అర్జున్ సర్జ బ్లాస్ట్ మూవీ కథతో రాబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇందులో హీరో తమ కుటుంబానికి ఆపద వస్తే ఫ్యామిలీని కాపాడుకోవడం కోసం చేసే పోరాటమే ఈ సినిమా.. ఇప్పుడు వెంకటేష్ హీరోగా రూపొందుతున్న ఈ సినిమా కూడా సేమ్ కథట. వెంకటేష్ ఒక రా ఏజెంట్.. ఫ్లాష్ బ్యాక్ ఉంటుందని, కానీ అవన్నీ వదిలేసి ఫ్యామిలీతో హ్యాపీగా లైఫ్ ని లీడ్ చేస్తూ ఉంటాడని.. అనుకోకుండా తన కుటుంబానికి ఆపద వస్తుందని.. మళ్లీ తాను గతంలోకి వెళ్లి కుటుంబాన్ని ఎలా కాపాడుకున్నాడు అనే కథతో ఈ సినిమా రాబోతుందని వార్తలు వినిపిస్తున్నాయి. మరి ఇటీవల బ్లాస్ట్ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు సేమ్ కథతో రాబోతున్న ఈ ఆదర్శ కుటుంబాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారా ? అనే కామెంట్లు వ్యక్తం అవుతున్నాయి.